# మేలు కొలుపు (Episode-5)

పాత్రలు :-

టీచర్ : స్త్రీ కంఠం/లేక మగ కంఠం

సుమిత : స్త్రీ కంఠం

రీట : ఎనిమిదేళ్ళ బాలిక కంఠం

రవి : పద్నాలుగేళ్ళ బాలుని కంఠం(రీట అన్నయ)

భూమి : స్త్రీ కంఠం

( స్కూల్ వాతావరణం. పిల్లల రణగొణ ధ్వనులు. ఇచ్చట కేవలం ఇద్దరు కంఠ స్వరాల్నే సూచించినప్పటికీ అందుబాటులో వుంటే వివిధ పిల్లల కంఠ స్వరాలను ఉపయోగించవచ్చు. )

( మైక్ ఆన్ చేసిన శబ్దం. మైక్ టెస్టింగ్....వన్...టూ...త్రీ.....మైక్ టెస్టింగ్..........)

టీచర్ ( మైకులో ) శుభోదయం పిల్లలూ ! ఈ ఆహ్లాదకరమైన ఉదయాన మీరంతా మన ఆడిటోరియంలో ఎందుకు సమావేశమయ్యారో తెలుసుకోవాలని మీకందరికీ కుతూహలంగా వుండి వుంటుంది.

అబ్బాయి కంఠం ఎండలు బాగా వున్నాయి గదా.....వేసవి సెలవులు ముందే యిస్తున్నారా మేడం ?

( పిల్లల కేరింతలు )

టీచర్(నవ్వింది) మీకెప్పుడూ సెలవుల గొడవే అయితే ఎలా ? ఈ రోజు మీకు నేను మీకొక వ్యక్తిని పరిచయం చేస్తున్నాను. వీరు మన పాఠశాలలోనే చదువుకున్న ఒక పూర్వ విద్యార్థిని. ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్ రాష్ట్రం ప్రతి సంవత్సరం చదువుకున్న ప్రకటించే గ్రీన్ గ్లోబ్ అవార్డు ఈ సంవత్సరం గెల్చుకుంది. స్థిరమైన అభివృద్ధి అనే భావన విషయం లో తన వంతు కృషి చేసినందుకు ఈ బహుమతి లభించింది ( చప్పట్లు ) మీ అందరికీ స్థిరమైన అభివృద్ధి అనే

భావన గూర్చిక్ అవగాహన వుందని భావిస్తున్నాను. భవిష్యత్తు తరాలకు నష్టం వాటిల్ల కుండా వర్తమానంలో ప్రజల అవసరాలను తీర్చుకోగలగడం స్థిరమైన అభివృద్ధి గా భావిస్తాం.

రీటా — అవసరాలంటే....విద్యార్థులు, బాలల అవసరాలు కూడానా ?

టీచర్ — తప్పకుండా స్థిరమైన అభివృద్ధి మీ కోసమే కాదు. మీ పిల్లలు....వారి పిల్లలు ఇంకా యింకా అందరికీ ( నవ్వులు ). భూమ్మీద పుట్టిన ప్రతి మనిషి అవసరం తీర్చడమే అభివృద్ధి లో భాగం. ఇప్పుడు మన పూర్వ విద్యార్థిని సుమిత డోర్న కంటి ని వేదిక మీదకు మీ కరతాళ ధ్వనుల మధ్య ఆహ్వానిస్తున్నాను. గివ్ హర్ ఎ బిగ్ హాండ్. ( చప్పట్లు ) ( కేరింతలు )

టీచర్ — నిన్ను వేదిక మీదకు ఇలా ఆహ్వానించడం మాకెంతో గర్వంగానూ, సంతోష దాయకంగా వుంది సుమితా ! ఈ పాటశాలలో చదువు కొని సమున్నతమైన గౌరవ మర్యాదలు పొందడం మాకు అత్యంత గర్వకారణం ! నీకు జూనియర్లయిన ఈ విద్యార్థులకు ‘ స్థిర అభివృద్ధి’ అనే భావన పట్ల అవగాహన కలగ చేయాలని కోరుతున్నాను.

సుమిత — ధన్యవాదాలు టీచర్ ! నేడు నేను చదువు కున్న పాటశాలలో మీ అందరి ముందు నిలబడే సత్కారం లభించడం నాకెంతో సుదినంగా భావిస్తున్నాను. పాటశాలతో నా అనుబంధం కొనసాగింపు గా ఈ కార్యక్రమం భావించడమే గాకుండా నా తర్వాతి తరాలకు నా అనుభవాలను అందచేయడం ద్వారా ఒక దీపపు సెమ్మను అందచేస్తున్నానన్న పవిత్ర భావన నాలో కలుగుతున్నది. నా పాటశాల కీర్తి ప్రతిష్టలు మరింత దేదీప్యమానంగా వేలుగుతాయన్న్న నమ్మకం నాలో జనిస్తుంది.

రవి — స్థిరమైన అభివృద్ధికి ప్రస్తుత తరం కూడా దృడంగా పని చేస్తుంది అక్కా !

( అందరూ కేరింతలు )

సుమిత — స్థిరమైన అభివృద్ధి గురించి కొంత అవగాహన మీకు వొండొచ్చు. నాకు పాటం చెప్పిన టీచర్లు యిప్పుడు ఈ పాటశాలలో కొంత మంది లేకపోయినప్పటికీ విజ్ఞాన భావనలు వరుసగా అందుతాయని నాకు తెలుసు. నేను ఉపన్యాసం యివ్వడం కంటే మీలో కలిగే సందేహాలను మీరు

నన్ను ప్రశ్నించడం ద్వారా సందేహ నివృత్తి చేసుకోవాలని కోరుతున్నాను.

రీటా — అక్కా ! నా పేరు రీటా ! నాకు ఎనిమిదేళ్ళు కాని యిప్పటి వరకూ నేను ఈ ' ' 'స్థిర అభివృద్ధి' అనే మాటను వినలేదు. వివరంగా చెప్తారా ?

సుమిత — రీటా ! ఒక మంచి, ప్రాధమిక ప్రశ్నను అడిగావు. విద్యార్ధుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి. మనందరం మనక్కావలసినవన్నీ ఈ భూమి నుండే పొందుతున్నాం. గాలి, నీరు, దుస్తులు, నివాసముండటానికి గృహం.....వీటిలో యిప్పటి వరకు గాలి ఉచితంగా లభించినా కొన్ని వనరుల కోసం మనం శ్రమ పడాలి. ఉదాహరణకు ఆహారం కావాలంటే రైతులు పొలాల్లో కష్టపడతారు. మనం కూడా కష్టపడి డబ్బు సంపాదించి కొనుక్కుంటాం. రైట్ ?

అందరూ — ఔను.

సుమిత — భూమి నుండి మనం పొందే వస్తువులన్నింటికీ మనం ' వనరులు ' అంటాం. వనరులు రెండు రకాలు. మళ్ళీ మళ్ళీ పునరుద్ధరించు కోగల లేక పున దృవీకరించు కోగల నవరులు కొన్ని. మళ్ళీ పున దృవీకరించలేని వనరులు మరికొన్ని.

టీచర్ — పిల్లలూ ! తిరిగి ఉపయోగించ లేని లేక పున దృవీకరించలేని వనరులు పరిమితంగా ఉంటాయని మీకు అర్ధం అయివుంటుంది. ఇవి అయిపోతే మళ్ళీ మనకు యివి దొరకవు.

సుమిత — అలాగే పున దృవీకరించుకొనే వనరులు అంటే తిరిగి మనం ఉపయోగంలోకి తీసుకు రాగలిగిన వనరులు అయిపోయినప్పటికీ తిరిగి మళ్ళీ వాటిని మన చుట్టూ వున్న పర్యావరణం కొద్ది కాలంలోనే మనకు సమకూరుస్తుంది.

రీటా — ఉదాహరణలు లేనిదే మాకు అర్ధం కాదు. మా టీచర్ పాటం చెప్పేటప్పుడు చాలా ఉదాహరణలు చెప్తుంది.

టీచర్ — సూర్యకాంతి ఒక ఉదాహరణ. ఈ రోజు లభిస్తుంది రాత్రి గడిచి పోయిన తర్వాత మళ్ళీ లభిస్తుంది. వాయు శక్తి కూడా మనం గాలిలోని ఆక్సిజన్ పీల్చుకుంటాం. తిరిగి చెట్లు ఆక్సిజన్ సమకూరుస్తాయి. పంటలు ఆహారాన్ని ప్రతి సంవత్సరం అందచేస్తాయి. జంతువులూ తమ సంతతిని వృద్ధి చేసుకోవడం ద్వారా మనకు అవి ఉపయోగపడ్తాయి. కాని, అదే పనిగా

జంతువుల ను వేటాడి నాశనం చేసినా, చెట్లను సమూలంగా నరికి వేసినా మనం అవి అందించే సేవలను అందుకోలేం. ఇక ఆ జంతువులూ, చెట్లూ మనకు అందుబాటులోకి రాకుండా పోతాయి.

సుమిత — మనం నూనె బావులు, బొగ్గు బావులు తవ్వుతాం. గనులలోని ఖనిజాలను, పెట్రోలియం లాంటి నూనె ను తవ్వి తీసుకుంటాం. ఒక యుద్ధం వచ్చి నూనె బావులను శత్రువులు తగల బెట్టినా, గనులలోని ఖనిజాలను పూర్తిగా తవ్వుకుని వినియోగించినా ఇక అవి మనకు దొరకవు. బొగ్గు బావి నుండి మొత్తం బొగ్గు తవ్వి తీసుకుంటే ఇక అక్కడ బొగ్గు మిగలదు. అవునా ?

రవి — మనం పెట్రోలు నూనేనూ, బొగ్గునీ ఇతర ఖనిజాలనూ తయారు చేయలేం గదా ! తవ్వి తీసుకుంటే లేక తగల బెడితే ఇంకేం మిగలదు.

టీచర్ — బాగా చెప్పావు రవీ !

సుమిత — ఒకవేళ వనరులన్నీ అయిపోతే మనం ఏం చేయగలం ?

( గుసగుసలు - నిశ్శబ్దం )

రీటా — ( సందేహంగా ) ఒకవేళ వనరులన్నీ అయిపోతే....మనం చచ్చిపోతామా ?

సుమిత — హుం......చచ్చిపోతామా, లేదా, ప్రత్యామ్నాయాలు వెతుక్కోగాలమా, చూద్దాం

( విరామ సంగీతం )

సుమిత — నేను మీకోసం ఒక వీడియో తీసుకొని వచ్చాను. అది చూద్దాం. భూదేవికే గొంతుక వుంటే ఏమంటుందో జాగ్రత్తగా విందాం.

భూమి — పరిణామ క్రమంలో మానవుడు ఉద్భవించినప్పుడు, 2100 సంవత్సరాలయ్యే సరికి మానవుడి జనాభా ప్రపంచంలో వెయ్యి కోట్లకు చేరుకోబోతున్నదని వూహించలేకపోయాను. మానవుడు కాకుండా యింకా ఇతర జీవులను నేను లెక్క లోకి తీసుకోలేదు.మనుషులకు తిండి పెట్టడమే కాదు, వారికి దుస్తులివ్వాలి. నివాసాలు ఏర్పరచాలి. గృహోపకరణాలు అంద చేయాలి. వారి సవాలక్ష కోరికల్ని తీర్చాలి. పైగా వారి ఉత్పత్తులను, వాటిని ఒక చోట నుండి మరో చోటకు రవాణా చేయడానికి ఇంధనాలు సమకూర్చాలి. వారు సుఖంగా జీవించడానికి అనేక వనరులను వారికివ్వాలి. కాని ప్రపంచ వ్యాప్తంగా మనుషులూ, దేశాలూ ఒకే విధంగా ఆలోచించరు గదా.

కొంతమంది దురాసాపరులు...దొరికినదంతా హస్తగతం

చేసుకోవడానికి నన్ను దోచుకుంటున్నారు. ( కేకలు వినపడుతున్నాయి....! 'ఇంకా కావాలి...ఇంకా కావాలి ! అని ) కొంత మంది తమకు లభించిన వస్తువులను వృధా చేస్తున్నారు ( నీళ్ళు కుళాయిల నుండి కారిపోతున్న చప్పుడు. 'అయ్యో...నీళ్ళు పోతున్నాయి పంపు ఆపండి. పట్ట పగలు వీధి దీపాలు ఎందుకో వెలుగుతున్నాయి' అంటూ మాట్లాడుకుంటున్న ధ్వనులు )

కొంత మంది విద్య లేని వాళ్ళు వనరుల ఉపయోగం వారికి తెలియదు. మరికొంత మంది అతి పేదలు. నేనిచ్చే బహుమతులు...పాపం...వారికి అందడమే లేదు. ( ఏడుపులు చిన్నపిల్లలు 'అమ్మా, ఆకలి...' అంటూ ఏడుస్తున్న ధ్వనులు, అబ్బా చలి పెడుతున్నది....ఏం చలి....అయ్యో...ఈ వానకు ఇళ్ళు కొట్టుకుపోతున్నాయి )
మనుషులు నాకు భారంగా మారుతున్నారు. కొంతమంది మేధావులకు నా అవస్థలు అర్ధం అవుతున్నాయి. కాని, వాళ్ళు తగిన చర్యలు తీసుకోలేకపోతే, నాకు న్యాయం చెయ్య లేకపోతే వినాశకాలం దాపురిస్తుంది.(గద్గద స్వరంతో )

పిల్లలు — భూమాత విషాదంలో మునిగింది. మనమే విధంగా సాయపడగలం ?

టీచర్ — ఈ సమస్య ఒక్కరిది కాదు. భూ ప్రజలందరిది. కాబట్టి అందరూ, అన్ని దేశాలూ సమన్వయంతో వ్యవహరించాలి. ఒకరితో ఒకరు చర్చించుకుని తగిన చర్యలు చేపట్టాలి.

సుమిత — అయితే ఇందులో మూడు ప్రధానమైన సమస్యలు యిమిడి వున్నాయి. అవి సాంఘిక సమస్యలు...ఆర్ధిక సమస్యలు...పర్యావరణ సమస్యలు.

రవి — అంటే సాంఘికాభివృద్ధి, ఆర్ధికాభివృద్ధి, పర్యావరణ అభివృద్ధి స్థిరమైన అభివృద్ధి కి మూల స్తంభాలన్న మాట. అంతేనంటారా ?

టీచర్ — రవీ ! చక్కగా ఆలోచించావు. ఈ మూడు స్థంభాల్లో ఏ ఒక్క స్థంభం బలహీనమైనా ఈ మానవ సమాజం నాశనం అవుతుంది.

రవి — ఈ మానవ వ్యవస్థను కాపాడటానికి ఈ మూడు స్తంభాల కోసం ఏ సంస్థ లైనా పని చేస్తున్నాయా ?

సుమిత — జాతీయ, అంతర్జాతీయ ప్రయత్నాలు ప్రస్తుతం పర్యావరణం మీద కేంద్రీకృతమై వున్నాయి. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం — దీన్ని UNEP — United Nations Environment of Programme అంటారు.

పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తున్నది. అలాగే అనేక దేశాల్లో పర్యావరణ పరిరక్షణ సంస్థలు లు EPA లు అంటే Environmental Protection Agencies పని చేస్తున్నాయి.

పిల్లలు — అలాగా

సుమిత — ప్రపంచ వాణిజ్య సంస్థ – WTO అంటే World Trade Organization ఆర్థిక విషయాల మీద దృష్టి కేంద్రీకరిస్తుంది.

పిల్లలు — ఓ – అలాగా ....

సుమిత — ఇంకొక సంస్థ ఆర్థిక, సాంఘిక అంశాలు రెండింటి పైనా పనిచేస్తుంది. అది ఆర్థిక సహకారం మరియు అభివృద్ధి సంస్థ . దీన్నే OECD ( Organization for Econom Corporation and Development ) అంటారు. సామాజిక న్యాయం, ప్రపంచ శాంతి స్థాపన కోసం కృషి చేస్తుంది. అయితే ఈ సంస్థలన్నీ ఐక్యరాజ్య సమితి లోని విభాగాలే.

టీచర్ — అంటే కేవలం ఐక్యరాజ్య సమితి మాత్రమే ఈ మూడు స్థంభాలకు బలోపేతం చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా పని చేస్తున్న ఏకైక సంస్థ.

సుమిత — అంతర్జాతీయంగా ఒక అనువైన ఒప్పందం కోసం కృషి చేస్తుంది. అయితే ఈ సంస్థలన్నీ ఐక్యరాజ్యసమితి లోని విభాగాలే.

టీచర్ — అంటే కేవలం ఐక్యరాజ్యసమితి మాత్రమే ఈ మూడు స్తంభాలను బలోపేతం చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా పని చేస్తున్న ఏకైక సంస్థ.

సుమిత — అంతర్జాతీయంగా ఒక అనువైన ఒప్పందం కోసం అన్ని దేశాలూ ప్రయత్నిస్తున్నాయి. ఈ ప్రయత్నాల నుండి మరో నూతన సంస్థ ఒకటి ఆవిర్భావిస్తుందేమో చూడాలి.

రీటా — అన్ని దేశాలూ ఒకే అభిప్రాయం మీదకు వస్తాయా ?

రవి — నేను వార్తా పత్రికల్లో చదువుతున్న విషయాలను బట్టి వేర్వేరు దేశాలు విభిన్న అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నాయి. ధనిక దేశాలు మరింత సదుపాయాలు సమకూర్చుకోవడానికి వెంపర్లాడుతున్నాయి. భూమి వనరులు కొల్లగొట్టి ఎక్కువ ఉత్పత్తులు చేయడం, ఎక్కువ వస్తువుల్ని వృధాగా పారవేయడం చేస్తున్నాయి. పేద దేశాలు ఆ స్థాయిలో లేకపోవడమే గాక కనీస అవసరాలను పేద దేశాల్లోని ప్రభుత్వాలు ప్రజలకు సమకూర్చ

లేకపోతున్నాయి. ( కాస్త ఆవేశంగా ) ధనిక దేశాలు, పేద దేశాలు ఒక ఒప్పందానికి రావడం, అందరికీ ఆమోద యోగ్యమైన ఒక అంగీకారానికి రావడం అసంభవం.

టీచర్ రవీ ! ( హెచ్చరిగా ) ఈ విషయంలో మనం ఆవేశకావేషాలకు లోనుకాకూడదు. సుమిత ఎం చెప్పుతున్నదంటే అంతర్జాతీయంగా ఒక ఆమోదానికి రావడం, ప్రపంచాభివృద్ధి కి సమిష్టి గా సహకరించుకోవడం, అభివృద్ధికి బాటలు వేయడం తప్పని సరిగా జరుగుతుంది. జరగాలి !

సుమిత ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి తన మొదటి సమావేశాన్ని స్వీడన్ దేశ రాజధాని స్టాక్ హోమ్ లో 1972 లో నిర్వహించారు. ప్రపంచ పర్యావరణం మీద దృష్టి సారించిన ఈ సమావేశంలో యిద్దరు దేశాధినేతలు స్వీడన్ కు చెందిన ఓలఫ్ పామ్, మన దేశ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పాల్గొన్నారు.

( పిల్లలు చప్పట్లు కొట్టారు )

టీచర్ ఈ ప్రధమ సమావేశం ప్రపంచంలోని పర్యావరణం, అభివృద్ధికి గల సంబంధాలను విశ్లేషించింది. దానితో ప్రపంచ దృష్టి పర్యావరణం వైపు మళ్ళింది. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమ రూపకల్పన జరిగింది. (UNEP)

సుమిత మరో ఇరవై సంవత్సరాలలో బ్రెజిల్ లోని ఒక గొప్ప పట్టణం రిమోడిజినైరో లో జరిగిన ఐక్యరాజ్య సమితి పర్యావరణం, అభివృద్ధి సమావేశం ( UNCED- United Nations Conference on Environment and Development ) జూన్ 3 నుండి 14 వరకు 1992 లో జరిగితే 178 దేశాల ప్రభుత్వాలు పాల్గొన్నాయి. 108 మంది ప్రభుత్వాధి నేతలు పాల్గొనగా మిగతావారు తమ ప్రతినిధులను పంపారు. 2400 మంది ప్రపంచ వ్యాప్తంగా వున్నా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ధరిత్రీ సదస్సు గా అభివర్ణిస్తారు.

రవి అంటే కేవలం తమ దేశాల గురించే ఆలోచించే ప్రభుత్వాలు మొత్తం భూమి గురించి ఆలోచించడం మొదలైందన్నమాట . నిజమే గదా. మనం మన

గాలిని, సముద్ర జలాలను విభజించి చూడటం కష్టమే గదా ! కాలుష్యం ఒక ఖండం నుండి మరో ఖండానికి దేశాల హద్దులు దాటి పయనిస్తుంది.

టీచర్ అవును .ఇది అంతర్జాతీయంగా స్థిర అభివృద్ధి కోసం ప్రణాళికలు తయారు చేసిన మొదటి సదస్సు. ఇక్కడే జీవ వైవిధ్యం కాపాడాలన్న చర్చకు అంకురార్పణ జరిగింది.ఒక ఒప్పందం మీద అందరూ సంతకాలు చేశారు.

సుమిత అవును. భారతదేశం కూడా సంతకం చేసింది. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. జాగ్రత్తగా పొదుపుగా ఉపయోగించాలి. న్యాయ బద్ధంగా ఉపయోగించాలి. జన్యు వనరులను సమానంగా లాభసాటిగా వాడుకోవాలి.

రవి అవును. జీవులు కొన్ని పూర్తిగా అంతరించిపోతే సహజవనరులు అనేకం దెబ్బతింటాయి. దృఢ అభివృద్ధి సహజవనరుల మీద ఆధారపడి వుంటుంది. మొక్కలు, జంతువులలోని జన్యువులే వ్యవసాయ, ఔషధ, ఇతర జీవ సాంకేతిక పరిశ్రమలకు ఆధారమవుతాయి. కొత్త వంగడాలు, ఎక్కువ దిగుబడిని సాధించే జీవులు తయారవుతాయి.

సుమిత వాస్తవం మాట్లాడుకోవాలంటే మనకు యింకా ఏయే జీవజాతులు మనకు బాగా ఉపయోగపడతాయన్న అంశాలను మనం వివరంగా అధ్యయనం చేయనేలేదు. జీవ జాతులు కొన్ని అంతరించిపోతే వాటిని మనం ఉపయోగించుకోగలిగిన అవకాశాలను కూడా కోల్పోతాం.

టీచర్ మళ్ళీ చెప్తున్నాను ! ధరిత్రీ సదస్సు మొదటిసారి ‘జీవవైవిధ్య పరిరక్షణ ‘ సకల మానవాళి సర్వతోముఖాభివృద్ధి లో అంతర్గత భాగమని ప్రపంచం గుర్తించింది.

( చప్పట్లు ) ( విరామసంగీతం )

రీటా మేడం ! జీవ వైవిధ్యం గూర్చి గుర్తించడానికి మనకు స్టాక్ హోమ్ సమావేశం తర్వాత ఇరవై సంవత్సరాలు పట్టింది కదా. మనం దాని ననుసరించి కార్యక్రమాలు చేపట్టడానికి మరో ఇరవై సంవత్సరాలు పడుతుందా ?

టీచర్ ( నవ్వింది ) లేదు.లేదు. ఈ ధరిత్రీ సదస్సులో చాలా ఒప్పందాలు అందరూ సంతకం చేసారు. ఉదాహరణకు ఆ ఒప్పందాల ననుసరించే మరికొన్ని అంశాలమీద దేశాలమధ్య అంగీకారాలు కుదిరాయి. అవి, 1978 పెద్ద

సరస్సుల నీటి నాణ్యతా ఒప్పందం ( సింబల్స్ మోగిన ధ్వని ), ఎల్లలు దాటిన దూర శ్రేణి గాలి కాలుష్యం పై జెనీవా ఒప్పందం 1979 ( సింబల్స్ మోగిన ధ్వని ) గాలిలోని గంధక ప్రసరణ తగ్గింపుల పై హేల్సికీ ఒప్పందం 1985 ( సింబల్స్ మోగిన ధ్వని) 1988 లో ఒఝోన్ లేయర్ క్షీణత కలిగించే పదార్థాల వినియోగం పై మాంట్రియల్ ఒప్పందం ( సింబల్స్ మోగిన ధ్వని ) 1989 లో ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాల తరలింపు పై బేసన్ సదస్సు ఒప్పందం ( సింబల్స్ మోగిన ధ్వని )

సుమిత — కాని 1987 సంవత్సరం వచ్చే వరకు 'స్థిరమైన అభివృద్ధి' అనే మాట మన పద కోశంలోకి రానే రాలేదు.

రవి — ఓ – అంటే కలకాలం ఉండాల్సిన ఒక భావం ఇటీవలే ఒక పదంగా రూపొందింది.

సుమిత — ఔను.ఐక్యరాజ్య సమితి సర్వ సభ్య సమావేశం ఒక ప్రపంచ పర్యావరణం మరియు అభివృద్ధి కమీషన్ ' ని 1983 డిసెంబర్ లో నియమించింది. దీన్నే WCED ( world Communication on Environment and Development ) అన్నారు. ఈ కమీషన్ అధ్యక్షుడు నార్వే దేశపు మాజీ ప్రధాని గ్రో హార్లెం బ్రంట్ లాండ్. ఆయన ఆధ్వర్యంలో ఆ కమీషన్ యిచ్చిన నివేదికను బ్రంట్ లాండ్ నివేదిక అంటారు. ఈ నివేదిక 1987 లో విడుదలైంది. అందులో మొదటి సారి స్థిరమైన అభివృద్ధి – Sustainable Development అనే పదం వాడారు.

టీచర్ — పర్యావరణం, ఆర్థిక అంశాల మధ్య పరిణయానికి సమయం ఆసన్నమైందని బృంట్ లాండ్ నివేదిక చెప్పింది.

( పిల్లల్లో గుసగుసలు )

సుమిత — ఓహ్...పర్యావరణానికి, ఆర్థిక తత్వానికి వివాహమేమిటని మీరు తికమక పడుతున్నట్లుంది.

అందరూ — ఔనౌను.

టీచర్ — సంగ్రహణ, విశ్లేషణం, ఉత్పత్తి, రవాణా, వినియోగం, విసర్జన వంటి ప్రక్రియలు పర్యావరణం మీద ప్రభావం చూపుతాయి. అనేక వ్యర్థ పదార్థాలను సృష్టిస్తాయి. కాబట్టి ఆర్థికాభివృద్ధికి, ఉత్పత్తులకు, పర్యావరణానికి సంబంధ స్వామ్యం వుంటుంది.

| | |
|---|---|
| అందరూ | ఓ....అలాగా |
| సుమిత | పర్యావనాన్ని పరిగానలోనికి తీసుకోకుండా ఆర్ధికాభివృద్ధికి ప్రణాళికలు వేయడం పర్యావరణాన్ని నాశనం చేస్తుంది. |
| రవి | అవును నిజమే నేను ప్రతిరోజూ బడికి వచ్చేటప్పుడు ధర్మల్ విద్యుత్ కేంద్రం నుండి ఫాక్టరీ ల నుండి నల్లని పొగ గాలిలో కలిసి పోవడం చూస్తాను. మా ఇంట్లో, ఇరుగు పొరుగు ఇళ్ళల్లో శ్వాస సంభదిత వ్యాధులు అస్మా, ఊపిరి ఆడక పోవడం, తుమ్ములు, దగ్గులు పెరుగుతున్నాయి. మా అమ్మ  కిటికీ తలుపులు, ఇంటి తలుపులు ఎప్పుడూ మూసి వేస్తుంది. పాడు పొగ, పాడు గాలి అంటూ గొణుక్కుంటూ ఉంటుంది. |
| టీచర్ | గత యాభై ఏండ్ల లో 60% భూమి పై మంచి వాతావరణం పతనం అయిందని అంచనాలు వున్నాయి. 2040 సంవత్సరం వచ్చే సరికి భూతలం పై నున్న జీవులకు సహజ వనరుల వినియోగం 170% పెరుగుతుంది. అంటే అర్ధం ఏమిటి ? ఈ రెండింటినీ కలిపి చూస్తె భూమి మీద పడుతున్న భారాన్ని విశ్లేషించు కుంటే దానిని మోయగల శక్తి భూమికి వుందా ? అప్పుడు భూమి మీద జీవులు జీవించగలవా ? |
| సుమిత | అందరూ దీనిని గురించి ఆలోచించండి. ఇంటికి వెళ్ళి మీ కంప్యుటర్ల ముందు కూర్చొని గూగుల్ లో వెదికి స్థిరమైన అభివృద్ధి కి ప్రపంచ వ్యాప్తంగా ఏయే దేశాలు ఏం ప్రయత్నాలు చేస్తున్నాయో, మనం ఎక్కడ వెనుకబడి వున్నామో ఒక నివేదిక తయారు చెయ్యండి. రేపు తీసుకురండి. ముగిస్తాను. |
| పిల్లలు | ధన్యవాదాలు అక్కా ! |
| | ( విరామ సంగీతం ) |
| | (రవి,రీటా రోడ్డు మీద నడుస్తున్నారు. హారన్లు, బ్రేకులు, వివిధరకాల ధ్వనులు) |
| రీటా | అన్నయ్యా ! నాన్నేమో అమెరికా, యితర యూరపు దేశాలు బాగా అభివృద్ధి చెందాయని ధనిక దేశాలని అంటాడు. మనం కాము. అందుకే నాన్న ఎప్పుడు చూడు.....డబ్బులేవని అంటుంటాడు. మనకు కారు లేదు. మనింట్లో ఫ్రిజ్ లేదు. డబ్బున్న వాళ్ళు ఎక్కువ వస్తువులు వాడుతారు కదూ ? |
| రవి | వస్తువుల వాడకం మన లాంటి కుటుంబాలే కాదు. ప్రపంచ వ్యాప్తంగా |

వస్తువులు ఎలా, ఎందుకు ఎ పద్ధతిలో వాడుతారో కూడా మనం చూడాలి.

రీటా అంటే....

రవి అంటే మన దగ్గర వస్తువులు లేవు. మనం వాడటం లేదు సరే....కాని ఇతరులు తమ వస్తువులను సద్వినియోగం చేస్తున్నారా అనేదే ప్రశ్న. ఉదాహరణకు మనం నీటిని వృధా చేస్తున్నామా - చెంబుడు నీళ్ళు సరిపోయే చోట బక్కెట్లు వాడుతున్నామా ? విద్యుత్తు ను అవసరం వున్నా, లేకపోయినా వాడుతున్నామా ? ఫ్యాన్లు వృధాగా తిరుగుతున్నాయా ? అవసరం లేని చోట దీపాలు వెలుగుతున్నాయా ? గదిలో ఎవరూ లేక పోయినా టి.వి. మోగుతున్నదా ? ఇదంతా వస్తు వినియోగానికి సంబంధించిన అంశాలు.

రీటా జనాభా పెరుగుతున్నదని అందుకే వస్తువులు ఎక్కువ వినియోగిస్తున్నారని అంటారు గా చాలా మంది

రవి సహజంగానే మనుషుల జనాభా పెరిగితే వస్తు వినియోగం పెరిగే మాట నిజమే. ప్రపంచంలో 2050 సంవత్సరం వచ్చేసరికి వెయ్యి కోట్ల జనాభా వుంటుంది. ప్రతి మనిషి వినియోగదారుడే. కాని ఆ వినియోగదారుడు ఏ వస్తువైనా ఎక్కువగానో, తక్కువగానో ఉపయోగిస్తాడు.

రీటా మనం తక్కువ ఉపయోగిస్తున్నాంగా, మనింట్లో కరెంటు తక్కువ కాలుతుంది. మనకు ఫ్రిజ్ లేదు. రెండు ఫాన్లు వున్నాయి. ఎయిర్ కూలర్ లేదు.

రవి వినియోగం సంపదతో ముడి పడి వుంది. 2030 సంవత్సరం వచ్చేసరికి మధ్య తరగతి కుటుంబాలు ప్రపంచంలో మూడింతలు అవుతాయి. వాళ్ళు తమ కోరికలను, కలలను సంతృప్తి పరచడానికి ఎక్కువ వస్తువుల వినియోగం కోరుకుంటారు. ధనికులు ఎలాగూ వస్తు వినియోగంలో ముందున్నారు. దానితో వస్తువులకు డిమాండ్ పెరుగుతుంది. నాన్న నాకు చెప్పిన విషయం ఒకటి గుర్తుంది. 1900 – 2000 సంవత్సరాల మధ్య ప్రపంచంలో ఆదాయం 21 % పెరిగిందట.

రీటా ఎక్కువ డబ్బు దొరికితే ఎక్కువ ఖర్చు చేస్తారు. వస్తువుల వినియోగానికి ఎక్కువ డిమాండ్. అంటే సహజ వనరులు ఎక్కువగా వాడుకుంటారు. అవి తరిగి పోతుంటాయి. అంటే...అంటే....( ఏడుపు గొంతుకతో )....ఎవ్వరికీ...రాబోయే తరాలకు...ఏమీ....మిగలదా ?

| | |
|---|---|
| రవి | ఓహ్....ఎందుకు నీకు ఆందోళన ? ప్రపంచ బరువు మనం మోయడం లేదు. అంతర్జాతీయంగా అన్ని దేశాలూ, అందరు దేసాధినేతలూ ఆలోచిస్తారు. సహకరించుకుంటారు. మనకు ఒక్కటే భూమి ఉంది. ఈ భూతలం నాశనం కావాలని ఎవరూ కోరుకోరు. ఇంటికి వెళ్ళి మనం మరింత సమాచారం సేకరిద్దాం. జాగ్రత్తగా నడువు. ఈ షాపు వాడు చూడు. చాలా వస్తువులు తెప్పించినట్లున్నాడు. అట్ట పెట్టెల్లో భద్రంగా అవి ఇంకా పేవ్ మెంట్ మీదే వున్నాయి. చూసి నడువు. |
| | ( విరామ సంగీతం ) |
| రవి | రీటా ! ఇక్కడికి రా ! కంప్యూటర్ 'ఆన్' చేశాను. మనం 'స్థిరమైన అభివృద్ధి' అనే అంశం మీద గూగుల్ లో వెదుకుదాం. |
| | ( కీ బోర్డు నొక్కిన ధ్వని....కంప్యూటర్ స్క్రీన్ తెరుచుకున్న సంగీతం ) |
| రవి | ఇదిగో ... |
| రీటా | ఓ చాలా అంశాలున్నాయి. ఇదేదో ముందుగా వుంది చూడు. సహస్రాబ్ది సదస్సు సెప్టెంబర్ 2000. 21 వ శతాబ్దం మొదలవుతున్న కాలం కాబట్టి ఈ అంశం వెతుకుదాం. చదువు. |
| రవి | సహస్రాబ్ది సదస్సునే మిల్లీనియం సదస్సు అంటారు. ఇందులో మొత్తం 8 అంతర్జాతీయ లక్ష్యాలు కాల పరిమితితో పాటు పెట్టుకున్నారు. |
| రీటా | ఏమిటా లక్ష్యాలు |
| రవి | పేదరికం, ఆకలి నిర్మూలన ( సింబల్స్ ధ్వని ), సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించడం ( సింబల్స్ ధ్వని ) మహిళా సాధికారత, సమానత్వం సాధన ( సింబల్స్ ధ్వని ) శిశుమరణాలను తగ్గించడం ( సింబల్స్ ధ్వని ) తల్లుల ఆరోగ్యాన్ని పెంపొందించడం ( సింబల్స్ ధ్వని ) హెచ్.ఐ.వి/ ఎయిడ్స్/ మలేరియా తదితర ప్రాణాంతక వ్యాధులపై పోరాటం చేసి మరణాలను తగ్గించడం ( సింబల్స్ ధ్వని ), పర్యావరణ స్థిరత్వం విధించడం ( సింబల్స్ ధ్వని ), అభివృద్ధి కోసం ప్రపంచ దేశాల మధ్య సహకారం సాధించడం ( సింబల్స్ ధ్వని ) |
| తల్లి | రవీ ! రీటా ! కంప్యూటర్ లో ఏం చూస్తున్నారు ? రోజూ ఈ సమయానికి యిద్దరూ ఆడుకోవడానికి వెళ్తారు గదా ? |

| | |
|---|---|
| రీటా | ఈ రోజు వెళ్ళడం లేదమ్మా. |
| తల్లి | ఎందుకు ? |
| రవి | మాకు స్కూల్లో ఒక ఆసక్తి కరమైన ఇంటి పని ఇచ్చారు. స్థిరమైన అభివృద్ధి గురించి తెలుసుకోమన్నారు. 6 సెప్టెంబర్ నుండి 8 సెప్టెంబర్ 2000 లలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం, న్యూయార్క్ లో జరిగిన సహస్రాబ్ది సదస్సు లో 189 దేశాలు, 22 స్వచ్ఛంద సంస్థలు చేయి చేయి కలిపి అభివృద్ధి సాధించడానికి కంకణం కట్టుకున్నాయని యిప్పుడే కంప్యూటర్ లో చూశాం. |
| తల్లి | అయితే మీరు మిల్లీనియం 2000 అభివృద్ధి లక్ష్యాల గూర్చి మాట్లాడుతున్నారు సెప్టెంబర్ 2, 2015 లోపల ఆ లక్ష్యాలు సాధించాలని ప్రపంచ దేశాలు భావించాయి. మీరు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు 2030 అని గూగుల్ లో వెదుకండి. |
| రీటా | అంటే 2015 వరకు ఈ దేశాలు ఒక దానితో ఒకటి సహకరించుకొని కూడా 2000 సంవత్సరంలో ఏర్పరుచుకున్న లక్ష్యాలు సాధించలేకపోయాయా ? |
| తల్లి | ( త్వరగా ) లేదు లేదు తల్లీ ! కొన్ని అద్భుతమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రపంచంలో పేదరికం ఓ మేరకు తగ్గింది. శిశుమరణాలు తగ్గాయి. ఆయుః ప్రమాణం పెరిగింది. సురక్షిత మంచి నీరు, పరిశుభ్రత కొంత అందు బాటులోకి వచ్చాయి. |
| రీటా | మరి మళ్ళీ 2030 అని కాల పరిమితి ఎందుకు విధించారు ? |
| తల్లి | అభివృద్ధి ప్రపంచ దేశాల్లో  అనుకున్న రీతిలో సమానంగా సాగలేదు. అనేక అంశాల్లో ఒక దేశం అభివృద్ధి బాగుంటే మరొక దేశం అభివృద్ధి సరిగాలేదు. అంతరాలున్నాయి. |
| రవి | ఒక దేశంలో కూడా ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి అంతరం వుంది అమ్మా. నేను స్కూలు కి వెళ్ళేటప్పుడు మురికి వాడల నుండి నడుచుకుంటూ వెళ్లాను. అక్కడ పేద ప్రజల జీవితానికి మనకూ అంతరం వుంది. సెలవుల్లో అమ్మమ్మ ఊరికి వెళ్ళాం. అక్కడి జీవితానికి యిక్కడ జీవితానికి కూడా అంతరం వుంది. ఏంతో మందికి ఇళ్ళులేవు . పేవ్ మెంట్ల మీదా, రైల్వే ఫ్లాట్ ఫారం ల మీదా, బ్రిడ్జిల  క్రింద నివసిస్తున్నారు. |

రీటా		అవును. చాలా మందికి డబ్బు లేదు. వాళ్ళు అడుక్కుంటున్నారు. చిరిగిపోయిన  బట్టలు వేసుకుంటున్నారు.

తల్లి		అవున్రా.....కాని పేదరికం అంటే ఆదాయం లేకపోవడం, వనరుల వినియోగం లేకపోవడం మాత్రమే కాదు.  ప్రాథమిక సేవలు లభించకపోవడం కూడా. చదువు కోవడానికి అవకాశం లేకపోవడం , ఆకలి తీరకపోవడం, సరియైన వైద్య సదుపాయాలు  లభించకపోవడం, కులాలు, మతాలు, ప్రాంతాలు ఆడ మగ భేదాలతో వివక్షకు గురికావడం, నిర్ణయాధికారం లేకపోవడం, పని దొరకక పోవడం యివన్నీ పేదరికం రూపాలే.

రవి		నేను స్థిర అభివృద్ధి లక్ష్యాలు – 2030 పేరుతో మా స్కూల్ లో ఒక చార్టు ప్రదర్శిస్తాను. గూగుల్ లో వెదికితే చూడు, యిక్కడ ఈ లక్ష్యాలు స్థిర అభివృద్ధి రియోడి జనికో 2012 లో నిర్దేశించారు. సుమిత అక్క మాకు ధరిత్రీ సదస్సు గురించి చెప్పింది. ఈ కార్యక్రమం ను ఆధారంగా తీసుకుని చార్టు తయారు చేస్తాను.

రీటా		నేను సాయం చేస్తాను అన్నయ్యా, ముందు లక్ష్యాలు రాసుకో, నేను చెప్తాను.

రవి		ఇందులో 17 లక్ష్యాలు వున్నాయి. ముందు నన్ను చదవనీ.

స్థిర అభివృద్ధి లక్ష్యాలు

మొదటిది   : అన్ని రకాల పేదరికాలను అన్ని చోట్ల లోనూ తుద ముట్టించాలి.

రెండవది    : ఆకలిని అంత మొందించాలి. ఆహార భద్రతా కల్పించాలి. పోషకాహారాన్ని అందరికీ సమకూర్చాలి.స్థిరమైన వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలి.

మూడవది   : ఆరోగ్యకరమైన జీవితాన్ని, క్షేమకరమైన పరిస్థితుల్ని అన్ని వయస్సుల వారికి, ప్రపంచంలో అందరికీ అందించాలి.  ( ధ్వని )

నాలుగవది  : జీవితాంతం అందరికీ, అన్ని వయస్సుల వారికీ సమాన నాణ్యత కలిగిన సమ్మిళిత విద్యావకాశాలను కల్పించాలి.  ( ధ్వని )

ఐదవది       : మహిళా సాధికారతను, మగవారితో సమానత్వాన్ని అందరు స్త్రీలకూ, బాలికలకు సాధించాలి.  ( ధ్వని )

ఆరవది       : నీటి లభ్యత అన్ని సమయాల్లో తగువిధం గా వాడుకునే నిర్వహణ, పారిశుధ్యం అమలయ్యేటట్లు చూడటం.

ఏడవది : ఆధారపడ తగిన మూల్యం అందరికీ అందుబాటులో వున్నా, స్థిరంగా శక్తి వనరులు లభ్యమయ్యేట్లు చూడటం.

ఎనిమిదవది : అందరికీ పని, ఉత్పత్తిలో భాగస్వామ్యమైన ఉద్యోగం, స్థిరమైన సమీకృత ఆర్ధికాభివృద్ధి జరిగేట్లుగా పాలన జరగడం.

తొమ్మిదవది : బలమైన ఆదారపడ దగిన మౌలిక సదుపాయాల నిర్మాణం, సమ్మిళితమైన స్థిరమైన పారిశ్రామీకరణ , అభివృద్ధి లో కొత్త ఆలోచనలను పెంపొందించే వ్యవస్థను ఏర్పాటు చేయడం.

పదవది : దేశం లోను, ఇతర దేశాల మధ్య కూడా అన్ని రకాల అసమానతలు తొలగించడం.

పదకొండవది : మానవ నివాసాలు, పట్టణాలు సురక్షితంగా, సమీకృతంగా ఆధారపడ తగినవిగా స్థిరంగా ఉండేట్లుగా రూపొందించడం.

పన్నెండవది : వినియోగంలోనూ, ఉత్పత్తులలోనూ దృఢమైన పద్దతులను ప్రవేశ పెట్టడం .

పదమూడవడి : భూతాపం, వాటి ప్రభావాలకు లోనుకాకుండా శీతోష్ణ స్థితి మార్పులను ఎదుర్కోవడం.

పద్నాలుగవది : మహా సముద్రాలను, సముద్రాలను, జలవనరులను కాపాడుకుంటూ స్థిరమైన అభివృద్ధికి బాటలు వేయడం.

పదిహేనవది : ప్రాంతీయ పర్యావరణ వ్యవస్థలను, పునరుద్ధరించడం, అభివృద్ధి పరచడం, రక్షించడమే గాకుండా అడవులను నిర్వహించడం, అటవీ నిర్మూలనం అడ్డగించడం, భూక్షమాన్ని నివారించి యధాతధాస్థితికి తీసుకుని రావడం, జీవవైవిధ్య నష్టాన్ని నివారించడం మొదలైన విషయాలను స్థిరంగా నిర్వహించడం.

పదహారవది : స్థిర అభివృద్ధి కోసం శాంతియుత, సమ్మిళిత సమాజాలను ప్రోత్సహించడం, అందరికీ న్యాయం అందేలా చూడటం, జవాబు దారీ తనం గల సమ్మిళిత, ప్రభావశీల సంస్థలను అన్ని స్థాయిల్లోనూ నిర్మించడం.

పదిహేడవది : దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం, అమలు చేయడం తద్వారా స్థిరమైన అభివృద్ధి సాధించడం.

( వీటిని రవి, రీటా, తల్లి ముగ్గురూ పంచుకుని చదివితే బాగుంటుంది. )

రవి — స్థిర అభివృద్ధి లక్ష్యాలు 2030 అన్ని రంగాలకు ప్రాధాన్యత ను యిచ్చారు. పేదరికం, ఆకలి పూర్తిగా అంతరించాలని కోరాయి. మంచి ఆరోగ్యం, నాణ్యతగల విద్య వసుధలో అందరికీ అందాలని అభిలషించాయి. లింగ వివక్షత అంతం కావాలని కోరాయి.

తల్లి — నిజం ! కాని తప్పదు ఈ ప్రపంచంలో ప్రతి తొమ్మిది మందికి ఒకరు సంతులిత ఆహారం అందక ఎదగలేకపోతున్నారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే ఈ ఎదుగుదల క్షీణించిన జనాభా వుంది. సంతులిత ఆహారం లేకపోవడం వల్ల ఐదు సంవత్సరాల లోపు శిశువుల్లో సగం మంది ఈ దేశాల్లోనే మరణిస్తున్నారు. వీరి సంఖ్య ప్రతి సంవత్సరం 31 లక్షలు ఉంటుందని నిపుణులు అంటున్నారు. స్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించగలిగితే అభివృద్ధి చెందే దేశాల్లో  గణనీయమైన మార్పులు సంభవిస్తాయి.

రీటా — అమ్మా ! అంతేకాదు సురక్షితమైన మంచినీళ్ళు, పరిసరాల పరిశుభ్రత, మనం కొనగలిగినంత స్వచ్ఛమైన శక్తి వనరులు, కాలుష్యం లేని  భూమి, సముద్రాలు....ఓహ్.....

రవి — అంతేనా ? చెయ్యడానికి తగిన పని, ఆర్థికాభివృద్ధి, కొంగ్రొత్త సృజనలు, అసమానతల తొలగింపు, నివసించ దగిన పట్టణాలు, బాధ్యతాయుతమైన వినియోగం, చక్కని శీతోష్ణస్థితి , లక్ష్యాలు సాధించడానికి సహకారం....అన్నీ గొప్పగా వున్నాయి. ముఖ్యంగా స్థిరమైన ఉత్పత్తి, బాధ్యతాయుత  వినియోగం అన్నింటి కంటే ముఖ్యమైనవి.

రీటా — ఇదంతా ఎవరికైనా సాధ్యమా ?

తల్లి — సైన్సు  ని విచక్షణతో  వినియోగించడం ఒక ప్రభావశీలమైన ఆయుధం...స్థిర అభివృద్ధి లక్ష్యాలు మనందరి మీద ప్రభావం చూపుతాయి...నిఖిల లోకం హర్షించడానికి ఒక స్థిరమైన, సురక్షితమైన గ్రహంగా వసుధ మారుతుంది. మానవత్వం వెల్లి విరుస్తుంది.

| | |
|---|---|
| రవి | ఐక్యరాజ్యసమితి ప్రస్తుత సెక్రెటరీ జనరల్ బాన్ –కీ- మూన్ ఈ అవసరమైన లక్ష్యాల గురించి ఏమన్నాడో దాన్ని కూడా నా చార్టులో నివేదిస్తాను. ( బాన్ కీ మూన్ కంఠ స్వరం సూచిస్తూ ఎవరైనా మాట్లాడవచ్చు) ఈ పదిహేడు స్థిర అభివృద్ధి లక్ష్యాలు Sustainable Development Goals సంక్షిప్తంగా SDG లు ప్రపంచాధినేతలు ప్రపంచ ప్రజల మధ్య కుదిరిన ఒక సామాజిక ఒప్పందం. మానవత్వ దర్సనానికి ఒక ప్రతీక. ఈ భూతలానికి, ప్రజలకు అందించిన ఆచరించాల్సిన ఒక నమూనా చిత్రం, విజయం కోసం వివరణాత్మక పధకం. |
| తల్లి | బాన్ కీ మూన్ డిసెంబర్ 31, 2017 న పదవీ విరమణ చేయబోతున్నాడు. ఆయన స్థానంలో పోర్చుగల్ మాజీ ప్రధాని ఆంటోనిమో గుటిరెస్ జనవరి 1, 2018 న బహు దేశాధినేతల సమ్మతితో పదవిని స్వీకరించబోతున్నాడు. |
| రీటా | అవునా ? |
| తల్లి | అయితే మన మహాత్మాగాంధీ చెప్పిన మాటల్ని కూడా మనం గుర్తు చేసుకోవాలి. 'ఈ ధరణి అందరి అవసరాలను తీర్చగల శక్తి గలది కాని ఏ ఒక్కరి దురాశను మాత్రం కాదు.' అన్నాడాయన. ఆయన తన కాలం కంటే ఏంతో ముందుగా ఆలోచించిన దార్శనికుడు. |
| రీటా | కాని నాకు ఏది అవసరమో, ఏది దురాసో ఎలా తెలుస్తుంది ? నాకు చాలా వస్తువులు కావాలని అనిపిస్తుంది. |
| తల్లి | ( నవ్వింది ) చాలా తేలిక తల్లీ ! ఒక వ్యక్తి ఏదైనా వస్తువు లేకుండా జీవించ లేకపోతే అది అవసరం. నీ అవసరాలు మూడు చెప్పరా ! |
| రీటా | లేకపోతే జీవించలేమా ? అయితే సులువుగా చెప్తాను. గాలి, నీరు, ఆహారం |
| తల్లి | కోరిక అంటే ఆ వస్తువు లేకుండా బతగ్గలవు. దానికి ప్రాధాన్యత యివ్వనవసరం లేదు....అంతే... |
| రవి,రీటా | ( నవ్వారు ) |
| రీటా | అమ్మా ! మాకు అర్ధం అయింది. మనం అంతు లేకుండా కోరికలు కోరితే అది దురాస. స్థిరమైన అభివృద్ధికి దురాశ శత్రువు. |
| తల్లి | అవును. ఇప్పటికి ప్రపంచాధినేతల కళ్ళు తెరుచుకున్నాయి. కొన్ని దేశాలు భూమికి అస్థిరమైన జీవన శైలులు కోరుకుంటున్నాయి. తమ దురాశాపూరిత కోరికతో కొంత మంది వ్యక్తులు పరిస్థితులను సంక్షిప్తం చేస్తున్నారు. అందుకే |

ప్రస్తుత పాటశాల విద్యార్థులు భావితరంలో బాధ్యతాయుతమైన పౌరులుగా, నాయకులుగా ఎదగాలంటే నేర్చుకోవాల్సింది చాలా వుంది. ఇంకా ఆలస్యం జరగదని ఆశిద్దాం.

| | |
|---|---|
| రవి | లేదమ్మా ! మేము ఆశావాహులం. |
| రీటా | 2030 కి స్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిస్తాం. |
| రవి | తప్పనిసరిగా సాధిస్తాం. |
| రీటా | ఓడిపోవడం మా కోరిక కాదు ! |

( విరామ సంగీతం )